# ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం

పరిపాలనా భవనం, రాజేంద్రనగర్, హైదరాబాద్ - 500 030

## రైతు సేవలో వ్యవసాయ విశ్వవిద్యాలయం

రాష్ట్రమంతా విస్తరించి వున్న 9 వ్యవసాయ కళాశాలలు ఒక్కో వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల, గృహవిజ్ఞాన కళాశాల, ఆహార విజ్ఞాన మరియు సాంకేతిక పరిజ్ఞాన కళాశాల, 11 పాలిటెక్నిక్ కళాశాలల ద్వారా బోధన కార్యాక్రమాలను నిర్వహించుచున్నది.

డిగ్రీస్థాయిలో కొత్తగా బి.టెక్ (ఫుడ్‌సైన్స్) మరియు బి.ఎస్సీ. (కమర్షియల్ అగ్రికల్చరల్ మరియు బిజినెస్ మేనేజ్‌మెంట్) కోర్సులను, స్నాతకోత్తర కోర్సు స్థాయిలో అగ్రిబిజినెస్ మేనేజ్‌మెంట్, బయోటెక్నాలజీ, ఫుడ్‌సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎన్వీరాన్‌మెంట్ సైన్స్ మరియు ఎం.టెక్ వ్యవసాయ ఇంజనీరింగ్ కోర్సులను ప్రవేశపెట్టింది. రాష్ట్రాన్ని 9 వ్యవసాయ వాతావరణ మండలాలుగా విభజించి, అందులో 46 పరిశోధన స్థానాలను నెలకొల్పి ఆ మండల స్థితిగతులకు అనుగుణంగా పరిశోదనా కార్యక్రమాలు చేపట్టుచున్నది. విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు నిర్విరామంగా కృషిసల్పి ఇప్పటివరకు వివిధపంటలలో 328 అధిక దిగుబడినిచ్చే రకాలు - హైబ్రిడ్‌లను విడుదల చేశారు. ఈ రకాలు దేశం నలుమూలల రైతుల మన్ననలు పొందుచున్నవి.

రైతు సోదరుల ప్రయోజనార్థం ఈ విశ్వవిద్యాలయం వారు బ్రీడర్, ఫౌండేషన్, విత్తనములను పంపిణీ చేస్తున్నది. ఆంధ్రప్రదేశ్ ప్రతికూల వాతావరణ పరిస్థితులలో ప్రత్యామ్నాయ వంటల సాగపై ప్రణాళికను తయారుచేసి రాష్ట్ర వ్యవసాయశాఖకు అందజేస్తుంది. రాష్ట్రంలోని మారుమూల ప్రాంతరైతాంగానికి నూతన సాంకేతిక పరిజ్ఞానమును ఎప్పటికప్పుడు అందించుటకై రాష్ట్రమంతటా 22 ఏరువాక కేంద్రాలు, 12 కృషి విజ్ఞాన కేంద్రాలు, వ్యవసాయ సమాచార మరియు ప్రసార కేంద్రం, విస్తరణ విద్యాసంస్థ, వ్యవసాయ సాంకేతిక విజ్ఞాన సమాచార కేంద్రం మరియు ఎలక్ట్రానిక్‌వింగ్, వీడియోకాన్ఫరెన్స్ వంటి విభాగాలు స్థాపించబడినవి.

రాష్ట్ర రైతు సోదరులకు కాలానుగుణంగా సమాచారాన్ని అందించుట కొరకు క్షేత్రనిర్ధారణ సందర్శనలు, శిక్షణా కార్యక్రమాలు, రైతు సదస్సులు, గ్రామాల దత్తత వంటి విస్తరణ కార్యక్రమాలు విరివిగా చేపట్టుచున్నది.

రైతు పొలాల్లో శాస్త్రవేత్తలు అనే వినూత్న కార్యక్రమాన్ని వ్యవసాయశాఖ సహకారంతో నిర్విఘ్నంగా నిర్వర్తించుచున్నది. ప్రతి ఏటా తెలుగు సంవత్సరాది నాడు వెలువడే "వ్యవసాయ పంచాంగం" అనే ప్రచురణ రైతులకు కావాల్సిన వ్యవసాయ సమాచారమును అందించడంలో తనవంతు కృషి చేయుచున్నది.

రైతు తన వంట పొలంలోని సమస్యలకు ఏ సమయంలోనైనా పరిష్కారం పొందుటకు యూనివర్సిటీ వారు కిసాన్ కాల్‌సెంటర్ (టోల్ ఫ్రీ నం.1551) మరియు కాల్‌సెంటర్‌ను (టోల్‌ఫ్రీ నెం. స్థాపించినారు.

**డా॥ పోచయ్య మరారి** — రిజిస్ట్రార్

**డా॥ పి. రాఘవరెడ్డి** — ఉపకులపతి

ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం

విభాగాలు స్థాపించుట

రాష్ట్ర రైతు సోదరులకు కాలానుగుణంగా సమాచారాన్ని అందించుట కొరకు క్షేత్రనిర్ధారణ సందర్శనలు, శిక్షణా కార్యక్రమాలు, రైతు సదస్సులు, గ్రామాల దత్తత వంటి విస్తరణ కార్యాక్రమాలను విరివిగా చేపట్టుచున్నది.

రైతు పొలాల్లో శాస్త్రవేత్తలు అనే వినూత్న కార్యక్రమాన్ని వ్యవసాయశాఖ సహకారంతో నిర్విఘ్నంగా నిర్వర్తించుచున్నది.

లకు విఘాతం కలిగినా సరే, వ్యవసాయ ఉత్పత్తుల ధరలు, సుంకాల విషయంలో తన పట్టు సడలరాదన్నదే ప్రభుత్వ సంకల్పమని దీన్నిబట్టి స్పష్టమవుతోంది. రైతులు వ్యవసాయోత్పత్తులు చేయాలికానీ, వాటికి ప్రోత్సాహక ధరలు ఆశించరాదని ప్రభుత్వం చేయకూడదన్నట్టు కనిపిస్తోంది. ప్రొఫెసర్ ఎం.ఎస్.స్వామినాథన్ సారథ్యంలోని జాతీయ రైతు కమిషన్ (ఎన్.సి.ఎఫ్.) సిఫార్సులను, వ్యవసాయంపై పార్లమెంటరీ స్థాయీ సంఘం సిఫార్సులనూ ప్రభుత్వం పక్కన పెట్టడమే ఇందుకు రుజువు. రైతుల ప్రయోజనాలకు ప్రభుత్వం మరోసారి పాతరేసిందనేది నిస్సందేహం.

## ప్రమాదంలో ఆహారభద్రత

న్యూఢిల్లీలోని అర్థగణాంక విభాగం (డి.ఇ.ఎన్.) వివిధ రాష్ట్రాల్లో వ్యవసాయ విశ్వవిద్యాలయాల ఆధ్వర్యంలో పనిచేసే కేంద్రాల ద్వారా ఆయా పంటల వ్యయాలకు సంబంధించి గణాంక వివరాలు సేకరిస్తుంది. కానీ ఈ ప్రక్రియ రైతుల వాస్తవ వ్యయాలను ప్రతిఫలింపజేయడంలేదు. పంట వ్యయాలకు సంబంధించి గణాంక వివరాల సేకరణకు నియమించిన సిబ్బందిలో పారదర్శకత, జవాబుదారీతనం, బాధ్యతా కొరవడ్డాయి. కుటుంబమంతా కలిసి పనిచేస్తున్నా, పశువులూ పనిలో భాగం పంచుకొంటున్నా, ఇతరత్రా ఎంతో శ్రమశక్తి వినియోగమవుతున్నా - వ్యవసాయ వ్యయాల్లో దాన్ని గణించడం లేదు. రైతులకు కానీ, రైతు సంఘాలకు కానీ ఇలాంటి పద్ధతి ఉందని తెలియదు. ఉత్పత్తి వ్యయాలు ఎక్కువగా ఉన్నాయని నిర్ధారించిన సి.ఎ.సి.పి. ఆ మేరకు కనీస మద్దతు ధర చెల్లించాలని సిఫార్సు చేసినా- కేంద్రప్రభుత్వం మోకాలడ్డుతోంది. సి.ఎ.సి.పి.కి చట్టబద్ధ హోదా లేకపోవడంతో ఎంతమాత్రం ప్రోత్సాహకరం కాని కనీస మద్దతు ధరలు నిర్ణయిస్తోంది. రైతులు పంట ఉత్పత్తులను అయినకాడికి అమ్ముకోవాల్సి రాకుండా ఉండాలంటే కనీస మద్దతు ధరలు హేతుబద్ధంగా ఉండాల్సిందే. అందుకు అనుగుణంగా మద్దతు ధరల వ్యవస్థ నంతటినీ ప్రక్షాళన చేసి, పారదర్శక విధానాలు రూపొందించాలి. ఆ ప్రక్రియలో రైతు సంఘాల ప్రతినిధులకు భాగం కల్పించాలి. సి.ఎ.సి.పి.కి చట్టబద్ధ హోదా ఇవ్వాలి. వ్యవసాయ ఉత్పత్తులకు ప్రోత్సాహక కనీస మద్దతు ధరలు లేకపోవడంవల్ల లక్షల సంఖ్యలో రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. వ్యవసాయ రంగం సంక్షోభంలో చిక్కుకుంది. దేశ ఆహార భద్రత ప్రమాదంలో పడింది. పరిస్థితి చక్కబడాలంటే ప్రభుత్వం తక్షణం దిద్దుబాటు చర్యలు చేపట్టాలి. వ్యవసాయ స్థాయీ సంఘం, అలగ్ కమిటీ, స్వామినాథన్ కమిషన్ చేసిన సిఫార్సుల అమలుకు కృషిచేస్తామని హామీ ఇచ్చే అభ్యర్థులకే వచ్చే ఎన్నికల్లో ఓటువేయడం ద్వారా బ్యాలెట్ శక్తిని రైతులోకం చాటుకోవాలి.

(రచయిత భారతీయ రైతు సంఘాల సమాఖ్య సలహాదారు)